నేటి కందం- నేటికి అందం

ఒక ఫోను చేసి నంతట
సకలోర్విన నాక్షణమున జరుగు ఘటనలన్
చకచక నందించుట యను
నొక బహుమతి నేడు రేడియో వెలయించెన్ !!
(25-2-1998 ఫోన్ చేస్తే
వార్తల నందించే సౌకర్యం భారత్ లో
ప్రారంభమైన రోజు)
-రాధశ్రీ
సెల్:9494481210




# నేటి నిజం

తెలుగు దినపత్రిక

website2:www.netinijam.com2 ఎడిటర్: భైస దేవదాస్: సెల్:9000065433 E-mail : netinijam93@gmail.com


చురక

ముున్ముందు దేశమంతా
ముఖ్యమైన జన గణన
కేంద్రం చేర్చేనా దాంట్లో
కట్టుబడి కుల గణన
సామాజిక న్యాయం
సర్కారుకు లక్ష్యం
ఉంటే ఏలా దీనిపైన
ఊసెత్తని నిర్లక్ష్యం
-వేల్పుల నారాయణ
9440433475



హైదరాబాద్ మంగళవారం 25-2-2025 NETI NIZAM Telugu Daily, RNI No.52865/93· Postal No. HQ/SD/258/2024-2026 సంపుటి :31 సంచిక:159 పేజీలు:6 వెల: రూ.1/-

## ఇండియన్ ఆడిట్ అండ్ అకౌంట్స్ సర్వీస్ అధికారులను కలిసిన భారత రాష్ట్రపతి



న్యూఢిల్లీ, ఫిబ్రవరి 24:ఇండియన్ ఆడిట్ అండ్ అకౌంట్స్ సర్వీస్, ఇండియన్ రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ సర్వీస్, ఇండియన్ రైల్వే మేనేజ్‌మెంట్ సర్వీస్ (అకౌంట్స్) మరియు ఇండియన్ రైల్వే మేనేజ్‌మెంట్ సర్వీస్ (ట్రాఫిక్) ఆఫీసర్ ట్రైనీల బృందం ఈరోజు (ఫిబ్రవరి 24, 2025) రాష్ట్రపతి భవన్‌లో భారత రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపది ముర్మును కలుసుకుంది.

ఇండియన్ ఆడిట్ అండ్ అకౌంట్స్ సర్వీస్ అధికారులను ఉద్దేశించి రాష్ట్రపతి ప్రసంగిస్తూ, 2047 నాటికి భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా మార్చే గొప్ప జాతీయ ప్రయత్నంలో తమ పాత్ర పోషించాల్సి ఉందని అన్నారు. కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ ఆఫ్ ఇండియా యొక్క మొత్తం సంస్థకు ఆధారమైన భారత రాజ్యాంగంలోని నిబంధనలను గుర్తుంచుకోవాలని ఆమె వారికి సూచించారు. రాజ్యాంగ ంలోని పార్ట్-ఎలోని అధ్యాయం-ఎ సంస్థ యొక్క పాత్ర, విధులు మరియు అధికారాల గురించి వారికి అవగాహన కల్పిస్తుండగా, రాజ్యాంగ ప్రవేశిక మరియు కాగ్ ప్రమాణం ప్రతి ఒక్కరికి వారి సంస్థ యొక్క ముఖ్యమైన పాత్రలు మరియు విధుల నిర్వహణలో మార్గదర్శక స్ఫూర్తిగా ఉండాలని ఆమె అన్నారు. వినూత్న పరిష్కారాలతో వాటాదారులకు మార్గనిర్దేశం చేయాలని మరియు సులభతరం చేయాలని ఆమె వారిని కోరారు. మానిటర్‌గా, కంట్రోలర్‌గా స్నేహితుడిగా, ఫిలాసఫర్‌గా, గైడ్‌గా వారి పాత్ర కూడా అంతే ముఖ్యమైన దని ఆమె అన్నారు.

రైల్వే సర్వీసెస్ అధికారులను ఉద్దేశించి రాష్ట్రపతి ప్రసంగిస్తూ, భారతదేశంలోని ప్రధాన భాగం ప్రతిరోజూ రైల్వే ట్రాక్‌లపై కదులుతుందని అన్నారు. రైల్వే సేవల అధికారులుగా, వారు మన చలనశీలతను వేగవంతం చేయడంలో మరియు తద్వారా మన ఆర్థిక వ్యవస్థ వృద్ధిలో ప్రధాన పాత్ర పోషించాలి. రైల్వే సేవలు పెద్ద సంఖ్యలో ప్రజల దైనందిన జీవన నాణ్యతను నిర్ణయిస్తాయని ఆమె హైలైట్ చేశారు. ప్రయాణంలో దేశానికి చేంజ్ ఏజెంట్ మరియు సర్వీస్ ప్రొవైడర్‌గా రైల్వే యొక్క మొత్తం ప్రభావం కోసం వారు పనిచేస్తున్నారని గుర్తుంచుకోవాలని ఆమె అధికారులకు సూచించారు.

## బాణాసంచా కేంద్రంలో పేలుడు .. ముగ్గురి సజీవ దహనం

చెన్నై, ఫిబ్రవరి 23: తమిళనాడులోని ధర్మపురిలో నేడు ఒక బాణసంచా తయారీ కేంద్రంలో పేలుడు సంభవించింది.. ఈ పేలుడు దాటికి మంటలు వేగంగా ఆ కేంద్రంలోకి వ్యాపించాయి.. ఈ ఘటనలో ఇప్పటి వరకు ముగ్గురు సజీవదహనమైనట్లు సమచారం.. మరో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు.. ఘటన వార్త తెలిసిన వెంటనే అగ్నిమాపక సిబ్బంది అక్కడకు చేరుకుని మంటలు ఆర్పే ప్రయత్నాలు చేస్తున్నది. గాయపడిన వారిని సమీపంలోని ఆసుపత్రులకు చికిత్స కోసం తరలించారు.

## ప్రపంచ నగరంగా ఎదుగుతున్న హైదరాబాద్- సీఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్, ఫిబ్రవరి 24: ప్రపంచ నగరంగా హైదరాబాద్ ఎదుగుతోందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. గత ఆగస్టులో అమెరికా పర్యటించిన సందర్భంగా ఆమ్‌జెన్ తో ప్రభుత్వం ఒప్పందం మేరకు మాదాపూర్‌లో ఆమ్‌జెన్ ఇండియా ఫెసిలిటీ సైట్ ను ప్రారంభించింది. ఆమ్‌జెన్ ఇండియా ఫెసిలిటీ సైట్‌ను సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, ప్రపంచంలో ప్రఖ్యాతిగాంచిన బయోటెక్నాలజీ కంపెనీల్లో ఒకటైన ఆమ్‌జెన్ తన మొట్టమొదటి అభివృద్ధి కేంద్రాన్ని హైదరాబాద్‌లో స్థాపించడం ఎంతో గర్వంగా ఉందని అన్నారు. ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ డి. శ్రీధర్ బాబు గారితో కలిసి గత ఆగస్టులో శాన్‌ఫ్రాన్సిస్కోలో ఆమ్‌జెన్ ఆర్ అండ్ డీ సెంటర్‌ను సందర్శించినప్పుడు సైంటిఫిక్ ఇన్నొవేషన్, రీసెర్చ్, బయో టెక్నాలజీ, ఫార్మా ఆవిష్కరణలలో కంపెనీ నిబద్ధతను గమనించామని చెప్పారు.

టెక్నాలజీ హబ్‌గా మరింత బలపడిన హైదరాబాద్

ఆమ్‌జెన్ హైదరాబాద్ రావడంతో బయోటెక్నాలజీ, లైఫ్ సైన్సెస్ రంగాల్లో ఇన్నొవేషన్, టెక్నాలజీ హబ్‌గా నగరం మరింత బలపడిందని సీఎం అన్నారు. తెలంగాణ రాష్ట్రం లైఫ్‌సైన్సెస్, ఫార్మా, బయోటెక్నాలజీ రంగాల్లో ముందంజలో ఉందన్నారు. ట్రిలియన్ డాలర్ల జీడీపీ రాష్ట్రంలో ఎదగడం, ప్రపంచంలో చైనా ప్లస్ వన్ గమ్యస్థానంగా హైదరాబాద్‌ను ప్రపంచంలోని అగ్రశ్రేణి నగరాల్లో ఒకటిగా మార్చాలన్న లక్ష్యంతో తమ ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. ఆమ్‌జెన్ భవిష్యత్తులో మరింత పురోభివృద్ధి సాధించడానికి అవసరమైన సహకారాన్ని అందించడానికి తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. పరిశోధనా రంగంలో, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు, అకడమిక్ భాగస్వామ్య రంగాల్లో ఆమ్‌జెన్ మరిన్ని పెట్టుబడులు పెట్టాలని కోరారు.

ఈ కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబు , ఆమ్ జెన్ చైర్మన్, సీఈవో రాబర్ట్ ఎ. బ్రాడ్వే , హైదరాబాద్‌లోని అమెరికా కాన్సుల్ జనలర్ జెన్నిఫర్ లార్సన్, ఆమ్‌జెన్ సీనియర్ వైస్-ప్రెసిడెంట్ డెరిక్ మిల్లర్ తదితరులు ప్రసంగించారు.

## త్రివేణి సంగంలో కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ పుణ్యస్నానం



న్యూఢిల్లీ, ఫిబ్రవరి 24:ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లోని త్రివేణి సంగమంలో ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ తన కుటుంబ సభ్యులతో కలిసి పవిత్ర స్నానం చేశారు. అనంతరం జ్ఞానేష్ కుమార్ మీడియాతో మాట్లాడారు. తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులతో కలిసి గంగా మాత ఆశీస్సులు పొందడానికి వచ్చినట్లు తెలిపారు. గంగా మాత ఆశీస్సులు అందరిపై కురిపించాలని కోరుకున్నట్లు తెలిపారు.

ఇటీవలే కొత్త భారత ఎన్నికల ప్రధాన కమిషనర్‌గా జ్ఞానేష్ కుమార్ ఎన్నికయ్యారు.ఆయన ఆధ్వర్యంలో ఈ ఏడాది చివరిలో బీహార్ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి.

## ఫామ్ హౌస్‌లో కూర్చొని కేసీఆర్ కుట్రలు.. రేవంత్

నిజామాబాద్, ఫిబ్రవరి 24:ప్రజలు తిరస్కరించినా కేసీఆర్ లో మార్పు రాలేదని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. నిజామాబాద్ పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనంలో రేవంత్ మాట్లాడారు. "కేసీఆర్ అవసరం రాష్ట్రానికి లేదని ప్రజలు తీర్పు ఇచ్చారు.. చేసింది చాలు.. ఇక ఫామ్ హౌస్ లో విశ్రాంతి తీసుకోమ్మని కేసీఆర్ కు ప్రజలు చెప్పారు. కానీ, ఫామ్ హౌస్ లో కూర్చొని ప్రభుత్వంపై కుట్రలు చేస్తున్నారు" అని సీఎం రేవంత్ ఆరోపించారు.

## ఆమ్జెన్ ఇన్నోవేషన్ సైట్‌ను ప్రారంభించిన రేవంత్ రెడ్డి ..

హైదరాబాద్, ఫిబ్రవరి 24:అమెరికాలోనే అతి పెద్ద బయోటెక్నాలజీ కంపెనీ ఆమ్జెన్ హైదరాబాద్ లో తమ న్యూ టెక్నాలజీ, ఇన్నోవేషన్ సైట్ ను ప్రారంభించింది. హైటెక్ సిటీ సమీపంలో ని అమ్జెన్ కార్యాలయ ప్రాంగణంలో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు అమ్జెన్ ఇన్నోవేషన్ సైట్ ను నేడు లాంచనంగా ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో అమ్జెన్ చైర్మన్, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ రాబర్ట్ ఎ. బ్రాడ్‌వే, అమెరికా కాన్సుల్ జనరల్ జెన్నిఫర్ లార్సెన్, అమ్జెన్ ఇండియా ప్రతినిధి సోమ్ చటోపాధ్యాయ, అమ్జెన్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ నవీన్ గుల్లపల్లి పాల్గొన్నారు.

ఇక ఈ సంస్థ 2025 నాటికి ఈ విస్తరణ లో భాగంగా 200 మిలియన్ల (దాదాపు రూ.1600 కోట్లు) పెట్టుబడి పెడుతుంది. రాబోయే సంవత్సరాల్లో మరిన్ని పెట్టుబడులకు ప్రణాళిక చేస్తోంది. బయో ఫార్మా రంగంలో మరిన్ని ఉద్యోగ అవకాశాలు కల్పించనుంది.

అమ్జెన్ తమ ఔషధాల శ్రేణిని మరింత అభివృద్ధి చేసేందుకు రాష్ట్రంలో కార్యకలాపాలను విస్తరిస్తుంది. ఏఐ, డేటా సైన్స్ తో డిజిటల్ సామర్థ్యాలను ఈ కొత్త సైట్ అందిస్తుంది

## వాళ్లకు మానవత్వం లేదు .. విపక్షాలపై మంత్రి కోమటిరెడ్డి ఫైర్

### -అందుకే ఈ ప్రమాదాన్ని రాజకీయం చేస్తున్నారు

### -మీడియాతో మంత్రి కోమటి రెడ్డి వెంకట్‌రెడ్డి

అమరావతి, ఫిబ్రవరి 23:ఎస్ ఎల్ బీసీ దుర్ఘటనలో సహాయచర్యలను పర్యవేక్షించేందుకు మంత్రి కోమటిరెడ్డి వెంకట ప్రమాద స్థలి దోమలపెంటకు సోమవారం ఉదయం చేరుకున్నారు. వీరితోపాటు మాజీ మంత్రి జానారెడ్డి, అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ, నాగార్జున సాగర్ ఎమ్మెల్యే తదితరులు కూడా చేరుకున్నారు. సహాయ చర్యలు జరుగుతున్న తీరుపై అధికారులతో చర్చించారు. అనంతరం కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ నేతలకు మానవత్వం లేదని.. ఎస్ఎల్‌బీసీ ప్రమాదాన్ని రాజకీయం చేయడం మంచి పద్ధతి కాదని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు నిరంతరం అక్కడ సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారని చెప్పారు. తూఫ్రాన్ రైలు ప్రమాదంలో స్కూల్ విద్యార్థులు చనిపోతే కేసీఆర్ కనీసం వెళ్లి పరమర్శించలేదని విమర్శించారు. " మీరు చేయని పనులు మేము చేస్తున్నాం" అని.. ఇలాంటి ఘటనలు జరిగినప్పుడు అందరం కలిసికట్టుగా ఉండాలన్నారు. ఆపదలో ఉన్నవారికి మనోధైర్యం ఇవ్వాలని, సురక్షితంగా తీసుకురావడానికి సలహాలు ఇవ్వాలన్నారు. ఇది రాజకీయాలు మాట్లాడే సమయం కాదని.. అందరినీ బయటకు తెచ్చిన తర్వాత మళ్లీ పనులు మొదలు పెడతామని.. ఆ తర్వాత బీఆర్ఎస్ వాళ్ల సంగతి చెబుతామన్నారు.



**ఇది బీఆర్ఎస్ నిర్లక్ష్యం**

గత ప్రభుత్వం (బీఆర్ఎస్) ఎస్ఎల్‌బీసీని నిర్లక్ష్యం చేసిందని, మేము దాన్ని పూర్తి చేయాలని భావిస్తే ఇలాంటి ప్రమాదం జరగడం బాధాకరమని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. అందులో చిక్కుకున్న 8 మంది క్షేమంగా బయటకు రావాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నానని అన్నారు. సొరంగం గురించి, ప్రాజెక్టుల గురించి మాట్లాడే అర్హత బీఆర్ఎస్‌కు లేదన్నారు. పదేళ్ల సొరంగాన్ని ఎందుకు పట్టించుకోలేదో చెప్పాలని.. కాళేశ్వరంలో చిన్న చిన్న సొరంగం పనులకు ఎంతో మంది చనిపోయారని, కాళేశ్వరంలో చనిపోతే బీఆర్ఎస్ నేతలు ఏమైనా సహాయ చర్యలు చేపట్టారా అని మంత్రి కోమటిరెడ్డి ప్రశ్నించారు.

## సీనియర్ సిటీజన్ గుర్తింపు కార్డుల జారీలో జాప్యం చేయరాదు

### -అధికారులకు సూచించిన జిహెచ్ఎంసి కమిషనర్ ఇలంబర్తి



హైదరాబాద్, ఫిబ్రవరి 24 (ఎక్స్ ప్రెస్ న్యూ స్): సీనియర్ సిటీజన్ గుర్తింపు కార్డుల జారీలో జాప్యం చేయరాదని జీహెచ్ఎంసీ కమిషనర్ ఇలంబర్తి సంబంధిత అధికారులకు సూచించారు. జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో నగరంలోని వివిధ ప్రాంతాల నుండి పలు సమస్యల పరిష్కారం కోరుతూ వచ్చిన ప్రజల నుండి కమిషనర్ ఇలంబర్తి అర్జీలను స్వీకరించారు. పలు సమస్యలకు అప్పటికప్పుడు పరిష్కారం దిశగా సూచించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ... ప్రజావాణిలో ఆయా విభాగాలకు సంబంధించి అందిన ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలని తెలిపారు. సీనియర్ సిటిజన్ కార్డుల జారీలో జాప్యం చేయకుండా త్వరితగతిన కార్డులు జారీ చేయడంపై దృష్టి సారించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఆయా విభాగాలకు సంబంధించిన అర్జీలను వేగవంతంగా పరిష్కరించడం పై దృష్టి సారించాలని తెలిపారు.జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 82 విన్నపాలు రాగా, అందులో టౌన్ ప్లానింగ్ విభాగానికి సంబంధించి 46, శానిటేషన్ విభాగానికి 5, ట్యాక్స్, హెల్త్ విభాగాలకు 4 చొప్పున, ఇంజనీరింగ్ మెయింటెనెన్స్, అడ్మినిస్ట్రేషన్ విభాగాలకు 3 చొప్పున, ఎఫ్.ఏ, ఎలక్ట్రికల్, ల్యాండ్ అక్విజిషన్, సిపిఆర్ఓ, యు.బి.డి విభాగాలకు 2 చొప్పున, హౌసింగ్ విభాగానికి ఒక ఫిర్యాదు అందగా, ఫోన్ ఇన్ ద్వారా 6 ఫిర్యాదులు అందాయి. జిహెచ్ఎంసి పరిధిలోని ఆరు జోన్లలో మొత్తం 112 అర్జీలు అందాయని, అందులో కూకట్ పల్లి జోన్ లో 51, ఎల్బీనగర్ 13, శేరిలింగంపల్లి జోన్ 12, సికింద్రాబాద్ జోన్ లో 27, చార్మినార్ జోన్ లో 8, ఖైరతాబాద్ జోన్ లో ఒక్క ఫిర్యాదు అందిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్లు శివ కుమార్ నాయుడు, గీతా రాధిక, పంకజ, రఘు ప్రసాద్, వేణుగోపాల్ రెడ్డి, సత్యనారాయణ, యాదగిరి రావు,సి సి పి శ్రీనివాస్,, చీఫ్ వెటర్నరీ అధికారి అబ్దుల్ వకీల్, సి.ఎం.హెచ్.ఓ డా.పద్మజ, అడిషనల్ సి.సి.పి లు ప్రదీప్, గంగాధర్, వెంకన్న,రంజిత్ కుమార్,వాటర్ వర్క్స్ జోనల్ మేనేజర్ సాయి రమణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాములు నాయక్, యు బి డీ డైరెక్టర్ వేంకటేశ్వర రావు, యు సి డీ పీ డి దేవేందర్ రెడ్డి, ఎస్టేట్ అధికారి ఉమా ప్రకాష్, జె.సి రెవెన్యూ మహేష్ కులకర్ణి, డిప్యూటీ సీఈ పనసారెడ్డి ఇరిగేషన్ ఈ ఈ నారాయణ, తదితరులు పాల్గొన్నారు..

## బీజేపీ ఎమ్మెల్యే విజేందర్ గుప్తాకు ఢిల్లీ స్పీకర్ పదవి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 24: ఢిల్లీ రాజకీయ వర్గాల్లో ముందు నుంచి చర్చ జరిగినట్టుగానే బీజేపీ ఎమ్మెల్యే విజేందర్ గుపా కు అసెంబ్లీ స్పీకర్ పదవి దక్కింది. విజేందర్ గుప్తాను స్పీకర్‌గా ఎన్నుకున్న అనంతరం సీఎం రేఖా గుప్తా ప్రతిపక్ష నాయకురాలు అతిషి సింగ్ ఆయనను పోడియం మీదకు తీసుకెళ్లి స్పీకర్ కుర్చీలో కూర్చోబెట్టారు. అందుకు సంబంధించిన దృశ్యాలను మీరు కింది వీడియోలో చూడవచ్చు..ఇటీవల జరిగిన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో అధికార ఆమ్ ఆద్మీ పార్టీ ఘోర పరాజయాన్ని మూటగట్టకుంది. బీజేపీ ఘన విజయం సాధించింది. మొత్తం 70 అసెంబ్లీ స్థానాలకుగాను బీజేపీ 48 స్థానాలను కైవసం చేసుకుంది. ఆమ్ ఆద్మీ పార్టీ 22 స్థానాలకే పరిమితమైంది. ఎన్నికల్లో గెలిచిన బీజేపీ కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది.

## రైతుల ఖాతాల్లోకి 19వ విడత పీఎం కిసాన్ నిధులు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 24:పధాని నరేంద్రమోదీ 'పీఎం కిసాన్ సమ్మాన్ నిధి స్కీమ్ కింద 19వ విడత నిధులను విడుదల చేశారు. బీహార్ రాష్ట్రంలోని భాగల్‌పూర్ లో జరిగిన సమావేశం నుంచి ఈ నిధుల విడుదల జరిగింది. ఈ ఏడాది ఆఖరులో బీహార్ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో పీఎం కిసాన్ నిధుల విడుదలకు బీహార్‌ను వేదికగా చేసుకున్నట్లు తెలుస్తోంది.తాజాగా ప్రధాని విడుదల చేసిన పీఎం కిసాన్ నిధులతో దేశవ్యాప్తంగా 9.8 కోట్ల మంది రైతులకు లబ్ధి చేకూరనుంది. 19వ విడత పీఎం కిసాన్ స్కీమ్ కింద ప్రధాని మొత్తం రూ.22,700 కోట్ల నిధులను విడుదల చేశారు. కాగా, ప్రధాని పర్యటన నేపథ్యంలో బీహార్‌లో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. భాగల్‌పూర్ జిల్లా కలెక్టర్, ఎస్పీ, సీనియర్ అధికారులు భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించారు.

ప్రధాని సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమానికి పలువురు కేంద్ర మంత్రులు, బీహార్ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## స్కావెంజర్ల వేతనాలు వెంటనే చెల్లించాలి : చెన్నకేశవులు

వరంగల్, ఫిబ్రవరి 24:ప్రభుత్వ పాఠశాలను పరిశుభ్రంగా ఉంచుతున్న స్కావెంజర్ల వేతనాలను వెంటనే అందించాలని ఏఐటీయూసీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు చెన్నకేశవులు అన్నారు. సోమవారం వరంగల్ కలెక్టరేట్‌లో డీఆర్వోను విజయ లక్ష్మికి స్కావెంజర్ల వేతనాలు చెల్లించాలని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొన్నేళ్లుగా ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న స్కావెంజర్లను క్రమబద్ధీకరిస్తే జీవితాలు చక్కబడుతాయి అనుకుంటే ప్రభుత్వం నుంచి కేటాయించినటువంటి కనీస వేతనం గత ఏడాది జూన్ నుండి ఇప్పటి వరకు ఇవ్వకుండా స్కావెంజర్ల జీవితాలతో చెలగాటమాడుతున్నారన్నారు.

## ప్రజల అవసరాలకు అనుగుణంగా సౌకర్యాలు కల్పిస్తున్నాం: ఎమ్మెల్యే ముఠాగోపాల్

హైదరాబాద్, ఫిబ్రవరి 24: ప్రజల అవసరాలకు అనుగుణంగా సౌకర్యాలు కల్పిస్తున్నామని ముషీరాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ అన్నారు. కవాడిగూడ డివిజన్ పరిధిలోని ఉన్నికోటలో రూ.కోటి 10 లక్షల వ్యయంతో ఏర్పాటు చేస్తున్న కమ్యూనిటీ హాల్ స్లాబ్ నిర్మాణ పనులను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఉన్నికోటలో దాదాపు 5 వందల కుటుంబాలు నివాసం ఉంటున్నాయన్నారు.

ఏ చిన్న శుభకార్యం జరుపుకోవాలన్న బయటకు వెళ్లాల్సి వస్తుందని, ఫంక్షన్ హాళ్లలో చేసుకోవాలంటే రెక్కాడితే కాని డొక్కాడని తమలాంటి వారికి భారమవుతుందని, తమకు కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేపట్టాలని విజ్ఞప్తి చేశారని తెలిపారు. అందుకే పేద, మధ్యతరగతి ప్రజలు అధికంగా ఉంటున్న ఇక్కడ కమ్యూనిటీ హాల్ ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. దీంతో ఉన్నకోట వాసులు శుభకార్యాలు జరుపుకోవడానికి అనువుగా ఉంటుందని చెప్పారు.జీ ప్లస్ వన్‌గా నిర్మాణం చేపడు తున్న కమ్యూనిటీ హాల్ పనులలో నాణ్యతా ప్రమాణాలు పాటించి ఆరు నెలల్లో పూర్తిచేసి బస్తీ వాసులకు అందుబాటులోకి తీసుకురావాలన్నా రు. ఎలాంటి అసాంఘిక కార్యకలా పాలకు తావు లేకుండా బస్తీ వాసులం దరూ కమ్యూనిటీ హాల్‌ను కాపాడుకో వాలని, శుభకార్యాల కోసం వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కవాడిగూడ డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షుడు వల్లాల శ్యాంయాదవ్, నాయకులు ముచ్చకుర్తి ప్రభాకర్, చిత్రాలనగర్ శ్రీహరి, వల్లాల శ్రీనివాస్ యాదవ్, మాధవి, రూప, మంజుల, శ్రీనివాస్ గుప్తా, వల్లాల రవియాదవ్, రాజు యాదవ్, రాజేష్, నర్సింగ్, సురేష్, శివ, వెంకటేష్ తదితర ఉన్నికోట వాసులు పాల్గొన్నారు.



# స్మార్ట్ ఫోన్ వరమా, శాపమా !

స్మార్ట్ ఫోన్ లేని వాడు నేటి డిజిటల్ యుగపు మనిషే కాదు అనే విపరీతమైన రోజులు వచ్చాయి. ఇంటర్నెట్ వాడకపోతే మానసిక దిగులు పెరుగుతుంది. వాట్సాప్, ఫేస్‌బుక్‌లు చూడకపోతే ముద్ద దిగడం లేదు. స్మార్ట్ ఫోన్ జేబులో లేక పోతే క్షణం గడవడం లేదు. స్మార్ట్ ఫోన్‌ను ఇంట్లో మరచిపోతే ఊపిరి ఆగినంత పని అవుతుంది. అన్నింటి కన్నా స్మార్ట్ ఫోన్ మిన్న అయిపోయింది. ఇటీవల విదేశీ విశ్వవిద్యాలయం చేసిన సర్వేలో ఆసక్తికరమైన, ప్రమాదకరమైన అంశాలు వెలుగులోకి వచ్చాయి. తమ ఆప్త మిత్రుల కన్న స్మార్ట్ ఫోన్ మిన్న అని 37 శాతం మంది అభిప్రాయపడగా, తమ తల్లిదండ్రుల కన్న స్మార్ట్ ఫోన్ ముఖ్యమని 29 శాతం యువత తెలుపడం మన స్మార్ట్ ఫోన్ బలహీనతను స్పష్టం చేస్తున్నది. మూడు నెలల పిల్లాడు సహితం స్మార్ట్ ఫోన్ బొమ్మ చూపకపోతే ముద్ద మింగడం లేదు. మన ముఖ్యమైన విధులను సహితం పక్కన పెట్టి స్మార్ట్ ఫోన్ సామాజిక మాధ్యమ సాగరంలో ఈదుతున్నాం. నేడో రేపో స్మార్ట్ ఫోన్ సొరచేపగా మారి మన భవిష్యత్తును మింగేయ చూస్తున్నది.

**స్మార్ట్ ఫోన్ ఎంత పని చేస్తున్నది !**

స్మార్ట్ ఫోన్ ఎంత మాయ చేస్తున్నది ? నాతో నేను మాట్లాడడమే ఎప్పుడో మానేసా. అమ్మనాన్నలతో ముచ్చట్లు లేవు, స్నేహితులు పలుచబడుతున్నారు. ఒంటరితనం మానసిక వ్యాధిగా మారుతున్నది. చికాకు పెరుగుతున్నది. అన్నం తినాలని పించదు. మైదాన ఆటలు అంతరించి పోతున్నాయి. ఏకాగ్రత మంటగలుస్తున్నది. మానవ సంబంధాలు పలుచబడి పోతున్నాయి. భార్య సహితం పరాయి స్త్రీగా మిగిలి పోతున్నది. భార్యను భర్తకు, తల్లిని పిల్లకు, తండ్రిని కొడుక్కు, విద్యార్థిని చదువుకు దూరం చేస్తున్నది. తల్లితండ్రులు అవసరాలను తీర్చే యంత్రాలుగా మారిపోయారు. స్మార్ట్ ఫోన్ ప్రమాదకరంగా మారి మానసిక, సమయ ఒత్తిడిని పెంచుతూ, ఆదుర్దా, నిరాశ, అనవసర ఆవేశాలకు ఆజ్యం పోస్తున్నది. మన సాధారణ ప్రవర్తనను కొన్ని మాసాల్లో మార్చివేయగల అతి తెలివిగల ఎలక్ట్రానిక్ సాధనంగా స్మార్ట్ ఫోన్ ఫోజులు కొడుతున్నది. ముఖ్యమైన పనిలో నిమగ్నమైన మరు క్షణమే ఫోన్ రింగ్ లేదా సామాజిక మాధ్యమ అలెర్ట్స్ మన దృష్టిని లాగేసుకుంటున్నాయి. "ఆలిని వదలగలను కాని నా అందాల ఫోన్ సుందరిని వదలలేను" అనే అకాలాలు వచ్చాయి. మనీ పర్సు కూడా అవసరం లేదంటూ స్మార్ట్ ఫోన్ కాలర్ ఎగరేస్తున్నది, మనిషిని కట్టు బానిసను చేస్తున్నది.

**స్మార్ట్ ఫోన్‌కు దూరం జరగండి, విజయానికి దగ్గరుండి:**

మన స్మార్ట్ ఫోన్ హిత శత్రువును జేబులో, టేబుల్ మీద, కప్ బోర్డులో లేదా చాలా దూరంగా పెట్టి మీ పనులు చేయడం ప్రారంభించండి. మీకే అర్థం అవుతుంది, ఏది మనకు విజయాన్ని, అధిక ఉత్పాదకతను పెంచుతుందో లేదా ఏది వైఫల్యాలను అంటకడుతుందో తెలుస్తుంది. స్మార్ట్ ఫోన్ జేబులో ఉన్నపుడు పని అసలే జరగదు. జేబుపై పెడితే 25 శాతం జరుగుతుంది. డ్రాలో వేస్తే 40 శాతం ఫలితాలు నమోదు అవుతాయి. దూరం పెడితే మన సామర్థ్యానికి తగిన గరిష్ట ఉత్పాదకత రికార్డు అవుతుంది, విజయాలను వెంట వెంటనే బహుకరిస్తుంది. అనగా ఫోన్ దూరం అయిన కొద్దీ విజయాలు మనకు దగ్గరవుతాయి.

**స్మార్ట్ ఫోన్‌ను సక్రమంగా వాడడం ఎలా !**

విధి నిర్వహణ లేదా చదుకునే సమయాల్లో స్మార్ట్ ఫోన్/సందేశాలు/కాల్స్ అందనంత దూరంగా, ఆఫ్ చేసి పెట్టండి. సన్నిహిత వాట్సాప్ గ్రూపుల మినహా ఇతర అనవసర గ్రూపుల నుండి తొలగిపోదాం. వార్తల యాప్‌లను సాయంత్రం వరకు దూరం పెడదాం. అతి ముఖ్యమైన కాల్స్ మాత్రమే చేద్దాం లేదా రిసీవ్ చేసుకుందాం. విడియో గేమ్స్, ఆడియో వ్యర్థ సమాచారాలకు దూరంగా ఉందాం. మనకు అత్యవసరం అనుకున్నపుడు మాత్రమే అవసర సమాచారం కోసం గూగులమ్మ తలుపులు తెరుద్దాం. ప్రతి అనవసర ప్రకటనలు లేదా సూచనలకు సమాధానాలు ఇవ్వవద్దు. అవసరమైన ఆడియో లేదా వీడియోలను మాత్రమే ఉపయోగిద్దాం. సామాజిక మాధ్యమాలు మన మెదడును తినేస్తున్నాయి. మనల్ని బుద్ధిహీనులుగా మారుస్తున్నాయి.

**స్మార్ట్ ఫోన్ రోజుకు ఎన్ని గంటలు మింగుతోంది !**

స్మార్ట్ ఫోన్ సాధనానికి స్వల్ప విరామమిచ్చి కుటుంబ సభ్యులతో కలిసి భోజనం చేయడం, వ్యాయామానికి సమయం ఇవ్వడం, స్నేహితులతో అప్పుడప్పుడూ మాట్లాడడం, అమ్మనాన్నల ఆప్యాయతను రుచి చూడడం, భార్యతో కాలక్షేపం చేయటం, ఏకాగ్రతతో చదవడం లాంటివి చేసి చూడండి, మీకే తెలుస్తుంది మీ మనసు ఎంత తేలిక అవుతుందో, మానసిక ఒత్తిడి దిగిపోతుందో. అందరికీ రోజుకు 1440 నిమిషాలు, 86,400 సెకన్ల సమయం మాత్రమే ఉంది. మీరు దీనిలో ఎంత సమయం స్మార్ట్ ఫోన్ వినియోగానికి వెచ్చిస్తున్నారో అంచనా వేయండి. కొంత మంది 500 నుండి 600 నిమిషాల వరకు ఫోన్‌తోనే సంసారం తేస్తున్నారు. వీరికి అపజయాలు నిర్ధారణ అయినాయి. ఫోన్‌ను పక్కన పెట్టి పనిపై ఏకగ్రత పెంచండి.

ఫోన్లో వ్యాసాలు/పుస్తకాలు చదవండి, విద్య విషయాలు సేకరించండి, ఆధునిక విజ్ఞానాన్ని అందిపుచ్చుకొండి. స్మార్ట్ ఫోన్ అంటే అందరికీ ఇష్టమే, కాని అది మన భవిష్యత్తును పాతాళంలోకి నెట్టకుండా చూసుకొండి. ఫోన్ యాప్ ఆవిష్కర్తలు చాలా తెలివైన వారు. మన ఏకాగ్రతకు తెలియకుండానే గాలం వేసి లాగేసుకోగలవు. స్మార్ట్ ఫోన్ పై పరిమిత ప్రేమను పెంచుకోండి. మన ఉత్పాదకత మన ధ్యాస మీదనే ఆధారపడుతుంది. మన ధ్యాసను ఫోన్ ధ్వసం చేసి మనల్ని చేతగాని వాడిగా మారుస్తుంది. మన ధ్యాసను మన అదుపులో పెట్టుకోవడానికి స్మార్ట్ ఫోన్‌కు పని వేళల్లో తాత్కాలికంగా విడాకులు ఇవ్వండి. జీవితాలను విజయ తోరణాలతో నింపేయండి. స్మార్ట్ ఫోన్ సాధనాన్ని స్మార్ట్‌గా వాడండి, స్మార్ట్‌గా సమాజంలో/చదువుల్లో/విధి నిర్వహణలో పేరు తెచ్చుకోండి.



-డా।।బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

# కేంద్రంలో మరియు ఎంపీలో మన ప్రభుత్వాలు నీటి భద్రతపై దృష్టి సారిస్తున్నాయి.. ఇది వృద్ధికి అవసరం: ప్రధానమంత్రి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 24:ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఈరోజు మధ్యప్రదేశ్‌లోని భోపాల్‌లో గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ 2025ను ప్రారంభించారు. సభను ఉద్దేశించి ప్రసంగిస్తూ, 10 మరియు 12వ తరగతి విద్యార్థులకు బోర్డ్ ఎగ్జామ్స్ ఉన్నందున, ఈవెంట్‌కు వెళ్లే తన భద్రతా చర్యలు విద్యార్థులకు అసౌకర్యాన్ని కలిగించే అవకాశం ఉన్నందున ఈ కార్యక్రమానికి తన ప్రవేశం ఆలస్యం అయినందుకు క్షమాపణలు చెప్పాడు. రాజభోజ్ భూమిలో పెట్టుబడిదారులను, వ్యాపార ప్రముఖులను స్వాగతించడం తనకు ఎంతో గర్వకారణమని శ్రీ మోదీ అన్నారు. విక్షిత్ భారత్ వైపు ప్రయాణంలో విక్షిత్ మధ్యప్రదేశ్ లేదా అభివృద్ధి చెందిన మధ్యప్రదేశ్ అవసరం కాబట్టి నేటి కార్యక్రమం ముఖ్యమైనదని ఆయన అన్నారు. శిఖరాగ్ర సదస్సును అద్భుతంగా నిర్వహించినందుకు మధ్యప్రదేశ్ ప్రభుత్వాన్ని ఆయన అభినందించారు.

"ప్రపంచం మొత్తం భారతదేశం పట్ల ఆశాజనకంగా ఉంది" అని శ్రీ మోదీ ఉద్ఘాటించారు మరియు భారతదేశ చరిత్రలో ఇటువంటి అవకాశం రావడం ఇదే మొదటిసారి అని అన్నారు. సాధారణ పౌరులు లేదా విధాన నిపుణులు లేదా సంస్థలు లేదా ప్రపంచంలోని దేశాలు, ప్రతి ఒక్కరూ భారతదేశం నుండి చాలా అంచనాలను కలిగి ఉంటారని ఆయన అన్నారు. భారత్‌పై గత కొన్ని వారాలుగా వస్తున్న వ్యాఖ్యలు ఇన్వెస్టర్లలో ఉత్సాహాన్ని పెంచుతాయని ఆయన హైలైట్ చేశారు. భారతదేశం అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా కొనసాగుతుందని ప్రపంచ బ్యాంకు ఇటీవల చేసిన ప్రకటనను గుర్తు చేస్తూ, OECD నుండి ఒక ప్రతినిధి "ప్రపంచ భవిష్యత్తు భారతదేశంలోనే ఉంది" అని వ్యాఖ్యానించడాన్ని ప్రధాన మంత్రి హైలైట్ చేశారు. ఇటీవల, వాతావరణ మార్పులపై ఐక్యరాజ్యసమితి సంస్థ భారతదేశాన్ని సోలార్ పవర్ సూపర్ పవర్‌గా ప్రకటించిందని ఆయన తెలిపారు.

చాలా దేశాలు మాత్రమే మాట్లాడుతుండగా, భారతదేశం ఫలితాలను అందిస్తుం దని కూడా ఈ సంస్థ పేర్కొంది. గ్లోబల్ ఏరోస్పేస్ సంస్థలకు భారతదే శం అద్భుతమైన సరఫరా గొలుసుగా ఎలా అభివృద్ధి చెందుతోందో కొత్త నివేదిక వెల్లడించిందని శ్రీ మోదీ పేర్కొన్నారు. ఈ సంస్థలు ప్రపంచ సరఫరా గొలుసు సవాళ్లకు భారతదేశాన్ని ఒక పరిష్కారంగా భావిస్తున్నాయి. భారతదేశంపై ప్రపంచ విశ్వాసాన్ని ప్రదర్శించే వివిధ ఉదాహరణలను ప్రధాని ఉటంకించారు, ఇది ప్రతి భారతీయ రాష్ట్రం యొక్క విశ్వాసాన్ని కూడా పెంచుతుంది. మధ్యప్రదేశ్‌లో జరుగుతున్న గ్లోబల్ సమ్మిట్‌లో ఈ విశ్వాసం స్పష్టంగా కనిపిస్తోందని ఆయన అన్నారు.

జనాభా రీత్యా భారతదేశంలో మధ్యప్రదేశ్ ఐదవ అతిపెద్ద రాష్ట్రమని పేర్కొన్న శ్రీ మోదీ, "వ్యవసాయం మరియు ఖనిజాల విషయంలో భారతదేశంలోని అగ్ర రాష్ట్రాలలో ఎంపీ ఒకటి'' అని అన్నారు. మధ్యప్రదేశ్ జీవనాధారమైన నర్మదా నదితో ఆశీర్వదించబడిందని మరియు జిడిపి ద్వారా భారతదేశంలోని మొదటి ఐదు రాష్ట్రాలలో ఒకటిగా నిలిచే అవకాశం ఎంపీకి ఉందని ఆయన ఉద్ఘాటించారు.

గత రెండు దశాబ్దాలుగా మధ్యప్రదేశ్ యొక్క పరివర్తన ప్రయాణాన్ని ఎత్తి చూపుతూ, విద్యుత్ మరియు నీటి విషయంలో రాష్ట్రం గణనీయమైన సవాళ్లను ఎదుర్కొన్న సమయం ఉందని, శాంతిభద్రతల పరిస్థితి మరింత అధ్వాన్నంగా ఉందని ప్రధాని వ్యాఖ్యానించారు.

ఈ పరిస్థితులు పారిశ్రామిక అభివృద్ధిని కష్టతరం చేశాయి. ప్రజల మద్దతుతో, మధ్యప్రదేశ్‌లోని తమ ప్రభుత్వం గత రెండు దశాబ్దాలుగా పాలనపై దృష్టి సారించిందని శ్రీ మోదీ పేర్కొన్నారు. రెండు దశాబ్దాల క్రితం ప్రజలు ఎంపీల్లో పెట్టుబడులు పెట్టేందుకు వెనుకాడేవారు, నేడు ఎంపీ పెట్టుబడుల్లో దేశంలోనే అగ్రగామిగా నిలిచిందని ఆయన అన్నారు. ఒకప్పుడు అధ్వాన్నమైన రోడ్లతో ఇబ్బంది పడిన రాష్ట్రం ఇప్పుడు భారతదేశంలోని ఈవీ విప్లవంలో అగ్రగామిగా ఉందని ఆయన హైలైట్ చేశారు. జనవరి 2025 నాటికి, ఎంఎలో దాదాపు 2 లక్షల ఎలక్ట్రిక్ వాహనాలు నమోదయ్యాయని, ఇది సుమారుగా 90 శాతం వృద్ధిని ప్రతిబింబిస్తుందని, ఇది ఓఖ కొత్త తయారీ రంగాలకు అద్భుతమైన గమ్యస్థానంగా మారుతున్నదని నిరూపిస్తున్నదని ఆయన అన్నారు.

"భారతదేశం గత దశాబ్దంలో మౌలిక సదుపాయాలలో విజృంభణను చూసింది", అని ప్రధాన మంత్రి హైలైట్ చేస్తూ, ఈ అభివృద్ధి వల్ల మధ్యప్రదేశ్ ఎంతో ప్రయోజనం పొందిందని వ్యాఖ్యానించారు. రెండు ప్రధాన నగరాలను కలిపే ఢిల్లీ-ముంబై ఎక్స్‌ప్రెస్‌వే ముఖ్యంగా ఎంపి గుండా వెళుతుందని, ముంబై ఓడరేవులు మరియు ఉత్తర భారత మార్కెట్‌లకు వేగవంతమైన కనెక్టివిటీని అందజేస్తుందని ఆయన నొక్కి చెప్పారు. మధ్యప్రదేశ్ ఇప్పుడు ఐదు లక్షల కిలోమీటర్లకు పైగా రోడ్ నెట్‌వర్క్‌ను కలిగి ఉందని ఆయన హైలైట్ చేశారు. ఎంపీలను ఆయన గుర్తించారు

# అసెంబ్లీ సమావేశాలకు వైసీపీ దూరం -జగన్ ప్రకటన

అమరావతి, ఫిబ్రవరి 23:అసెంబ్లీ సమావేశాలకు దూరంగా ఉండాలని వైసీపీ నిర్ణయించినట్లు వైసీపీ అధినేత వైఎస్.జగన్ తెలిపారు.

పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో ఆయన సమావేశమయ్యారు. తాను 30ఏళ్ల పాటు రాజకీయాల్లో ఉంటానని జగన్ చెప్పారు. అసెంబ్లీకి వెళ్లకపోయినా ప్రజా సమస్యల కోసం పోరాడుతా మని చెప్పారు. 2028 జమిలి ఎన్నికల్లో తాము అధికారంలోకి వస్తామని ధీమా వ్యక్తం చేశారు. వైసీపీ ఇచ్చిన ఇళ్లను వెనక్కి తీసుకుంటే ఊరుకునేది లేదని తేల్చిచెప్పారు.

# దమ్ముంటే ఆ నాలుగు స్థానాల్లో ఉపఎన్నికకు రండి. కూటమికి వైసిపి సవాల్

అమరావతి, ఫిబ్రవరి 23: సూపర్ సిక్స్ పథకాలపై రెఫరండంగా కుప్పం, మంగళగిరి, పిఠాపురం ఉపఎన్నికలకు వెళ్లే ధైర్యం ఉందా అని సవాల్ విసిరారు వైసిపి ఎంపి అవినాష్ రెడ్డి. కాకమ్మ కబుర్లు దద్దమ్మ మాటలు మాట్లాడితే సరిపోతుందా దమ్ముంటే కుప్పం, మంగళగిరి, పిఠాపురం, పులివెందుల ఉప ఎన్నికలకు రావాలి అంటూ సవాల్ విసిరారు. కడపలో ఆయన నేడు మీడియాతో మాట్లాడుతూ, వైసీపీ అధినేత జగన్‌కు ప్రతిపక్ష హోదా ఇస్తే అసెంబ్లీలో చంద్రబాబుకు సినిమా చూపిస్తాడని భయం అంటూ వ్యాఖ్యలు చేశారు. ప్రతిపక్ష హోదా ఇస్తే సమయం ఉంటుందని ప్రజల పక్షాన మాట్లాడే వీలు కలుగుతుందన్నారు. జగన్ అడిగే ప్రశ్నలకు సమాధానం లేక ప్రతిపక్ష హోదా ఇవ్వడం లేదంటూ విమర్శలు గుప్పించారు. జగన్ ఉప ఎన్నికలకు భయపడుతున్నారు అంటున్నారని అంత కూటమి గాలిలో కూడా ఆయన 65 వేలపై చిలుకు ఓట్లతో గెలు పొందారని చెప్పారు.

# గవర్నర్ పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన జాయింట్ కలెక్టర్, ఇన్ ఛార్జి ఎస్పీ



అమరావతి, ఫిబ్రవరి 23:ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ సోమవారం సాయంత్రం నంద్యాల జిల్లా, శ్రీశైలం దేవస్థానంలో పర్యటించనున్నారు. ఆయన రాక సందర్భంగా జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్ తో కలిసి జిల్లా ఇంచార్జ్ ఎస్పీ విక్రాంత్ పాటిల్ (ఐపియస్) సున్నిపెంట హెలీప్యాడ్ వద్ద భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు.

అనంతరం స్పెషల్ పార్టీ పోలీసులకు తగు సూచనలు చేశారు. శ్రీశైల అటవీ ప్రాంతం పరిధిలో స్పెషల్ బెటాలియన్ పోలీసులను కూడా రంగంలోకి దించారు. అడిషనల్ ఎస్పీ చంద్రబాబు, శ్రీశైలం సీఐ జి.ప్రసాదరావు తదితరులున్నారు.

# చైర్ పర్సన్ పదవికి సుధారాణి రాజీనామా

అమరావతి, ఫిబ్రవరి 23:తుని వైసీపీలో ములసం మొదలైంది. ఏం జరిగిందో తెలీదుగానీ, చైర్ పర్సన్ పదవికి ఆకస్మికంగా రాజీనామా చేశారు సుధారాణి. సోమవారం ఉదయం మీడియా ముందుకొచ్చిన ఆమె, చైర్ పర్సన్ పదవికి మాత్రమే రాజీనామా చేశానని, కౌన్సిలర్‌గా కొనసాగుతానని ప్రకటన చేశారు. దీంతో వైసీపీ నేతలు ఒక్కసారిగా షాకయ్యారు. అసలు ఏం జరిగిందో తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నారు.

ఇది ఇలా ఉంటే తుని మున్సిపాలిటీ వైస్ ఛైర్మన్ పదవి కన్నేసింది టీడీపీ. మొత్తం 28 మంది సభ్యులు 15 మంది మద్దతు పొందితే వైస్ ఛైర్మన్ పదవి దక్కడం ఖాయం. ఈ క్రమంలో దాదాపు 10 మంది కౌన్సెలర్లు వైసీపీకి రాజీనామా చేసి టీడీపీ వైపు వెళ్లారు. ఎక్స్ ఆఫీషియో టీడీపీ ఎమ్మెల్యే కావడంతో మరో నలుగురు కౌన్సెలర్ల మద్దతు టీడీపీకి అవసరమైంది. ఈ క్రమంలో అసలు రాజకీయాలు మొదలయ్యాయి. వైస్ ఛైర్మన్ పదవి నుంచేనాలుగు సార్లు వైస్ ఛైర్మన్ ఎన్నిక వాయిదా పడింది. టీడీపీ-వైసీపీ కౌన్సెలర్ల మధ్య క్యాంప్ రాజకీయాలు జోరుగా సాగాయి. చివరకు వైసీపీకి చెందిన కౌన్సెలర్లను మాజీ మంత్రి దాడిశెట్టి రాజా, ఛైర్మన్ ఇంట్లో బంధించినట్టు వార్తలు వచ్చాయి. ఈ విషయం తెలుసుకున్న వెంటనే టీడీపీ కార్యకర్తలు అక్కడికి రావడంతో పెద్ద రచ్చ అయ్యింది. ఈ క్రమంలో దాడిశెట్టి రాజాపై దాడి చేసే ప్రయత్నం చేశారు టీడీపీ కార్యకర్తలు. పోలీసులు రంగంలోకి దిగి పరిస్థితి చక్కదిద్దారు. ఇదే క్రమంలో సమావేశానికి కావాల్సిన కోరం లేకపోవడంతో వైస్ ఛైర్మన్ ఎన్నిక వాయిదా వేశారు అధికారులు. ఈ వ్యవహారం జరిగి దాదాపు నాలుగైదు రోజులు అయ్యింది. మరి ఏం జరిగిందో తెలీదు ఒక్కసారిగా సోమవారం మీడియా ముందుకొచ్చారు ఛైర్మన్ సుధారాణి.

రాజీనామాకు ముందు ఆదివారం రాత్రి చైర్ పర్సన్ సుధారాణి ఇంట్లో వైసీపీ కౌన్సెలర్లతో సమావేశం జరిగింది. దీనికి ఆ పార్టీకి చెందిన 14 మంది కౌన్సెలర్లు మాత్రమే హాజరయ్యారు. మరో నలుగురు టీడీపీ వైపు వెళ్లినట్టు అంతర్గత సమాచారం. ఇరు పార్టీల బలబలాలు సమానమయ్యాయి. పరిస్థితి గమనించిన సుధారాణి ముందుగానే తన పదవికి రాజీనామా చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ తమకు 17 మంది కౌన్సెలర్ల మద్దతు ఉందని చెప్పుకునే ప్రయత్నం చేశారామె. తనను కౌన్సిలర్ గా గెలిపించిన ప్రజల కోసం, పార్టీ కోసం పోరాడుతానని చెప్పారు. తనతోపాటు మిగతా కౌన్సిలర్లను తీవ్రమైన ఇబ్బందులు పెడుతున్నారని చెప్పుకొచ్చారు. తన రాజీనామా లేఖను కమిషనర్‌కు అందజేశారు సుధారాణి. కావాల్సిన బలం ఉంటే సుధారాణి ఎందుకు రాజీనామా చేశారన్నది అసలు ప్రశ్న పదవికి ఆమె రాజీనామా చేయడంతో తునిలో మున్సిపల్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్ల పదవులపై టీడీపీ వేగంగా అడుగులు వేస్తోంది. ఈ లెక్కన రేపో మాపో మున్సిపల్ సమావేశం జరగనుంది. మరి సభ్యులు ఈసారి ఛైర్మన్ గా ఎవర్ని ఎన్నుకుంటారో చూడాలి.

# విపక్ష హోదా ఒకరిచ్చేది కాదు .. ప్రజలే ఇవ్వాలి - జగన్ కు పవన్ కౌంటర్



అమరావతి, ఫిబ్రవరి 23:అసెంబ్లీలో వైసిపి కి విపక్ష హోదా ఇవ్వాలని కోరుతున్న ఆ పార్టీ అధినేత జగన్ కు జనసేనాని, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కౌంటర్ ఇచ్చారు.. అసెంబ్లీ మీడియా పాయింట్ లో ఆయన నేడు మీడియాతో మాట్లాడుతూ, 11 సీట్లు ఉన్న వైసిపి కి ప్రతిపక్ష హోదా ఎలా ఇస్తారు అంటూ నిలదీశారు. అసలు వైసీపీ పార్టీకి ప్రతిపక్ష హోదా రాదన్నారు. వైసీపీకి 11 సీట్లే వచ్చినా స్పీకర్ ఇన్ని రోజులు వాళ్లకు సరైన గౌరవం ఇచ్చారని చురకలు అంటించారు పవన్ . ప్రజలు ఇచ్చిన 11 సీట్లను గౌరవించి అసెంబ్లీకి రండి అంటూ ఆహ్వానించారు.. అసెంబ్లీలో వైసిపి కంటే తమదే పెద్ద పార్టీ అని పేర్కొన్నారు.. విపక్ష హోదా అనేది ఒకరిచ్చేది కాదని, అది ప్రజలే ఇవ్వాలని జగన్ కు హితవు పలికారు..

.వైసీపీ నాయకులు సభలో హుందాగా వ్యవహరించాల్సిన అవసరం, బాధ్యత ఉందని తెలిపారు . తొలి రోజునే గవర్నర్ ప్రసంగం ఎలా అడ్డుకుంటారని ప్రశించారు పవన్ . ప్రజల తీర్పు గౌరవించండని ఫైర్ అయ్యారు. వైసిపి స్థాయికి. తగ్గట్టు అసెంబ్లీ లో అవకాశాలు ఉంటాయని తెలిపారు. స్పీకర్ కూడా చాలా గౌరవంగా సమయం ఇచ్చారని వైసిపి ని ఎట్టి పరిస్థితి లో ఇబ్బంది పెట్టలేదని వివరించారు. వైసిపి హుందాగా ఉండాలని కోరారు పవన్ కళ్యాణ్.

# గుండెపోటుతో డిప్యూటీ సీఎం పీఏ మృతి – పలువురు సంతాపం

ఖమ్మం, ఫిబ్రవరి 24: (నేటినిజం ప్రతినిధి) :డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పీఏగా పనిచేస్తున్న ఖమ్మంకు చెందిన తక్కళ్ళపల్లి శ్రీనివాస్ (49)సోమవారం గుండెపోటుతో మృతి చెందారు. శ్రీనివాస్ ఐసీడీఎస్ జిల్లా ప్రాజెక్టు ఆఫీస్ లో సీనియర్ అసిస్టెంట్ గా పనిచేశారు. ప్రస్తుత డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఎమ్మెల్యేగా ఉన్నప్పటి నుంచి దాదాపు 11 ఏండ్లగా ఆయనకు వ్యక్తిగత సహాయకులుగా పనిచేస్తున్నారు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. శ్రీనివాస్ ఆకాల మృతిపై పలువురు సంతాపం ప్రకటించారు.

# శ్రీ సాంస్కృతిక కళాసారథి సింగపూర్ ఆధ్వర్యంలో శాస్త్రీయ సంగీతంపై ప్రత్యేక భాషణం

హైదరాబాద్, ఫిబ్రవరి 24: శ్రీ సాంస్కృతిక కళాసారథి సంస్థ ఆధ్వర్యంలో సింగపూర్‌లో శాస్త్రీయ కర్ణాటక సంగీతంపై విశ్లేషణ ప్రసంగాలు నిర్వహించారు. గానకళానిధి కలైమామణి డాక్టర్ తాడేపల్లి లోకనాథశర్మచే శుక్ర, ఆదివారం సాయంత్రం వేళలో ఈ ప్రసంగాలు చేశారు. ఈ సందర్భంగా కర్ణాటక సంగీత ఆలాపన విధానాలపై విశ్లేషణాత్మక ప్రసంగాన్ని తెలుగువారి కోసం ప్రత్యేకించి అందించారు.

"ఎప్పుడూ వివిధ శాస్త్రీయ, సినీ సంగీత కార్యక్రమాలను సింగపూర్‌లో ఏర్పాటు చేస్తూనే ఉంటామని, కానీ తొలిసారి ఈ విధంగా వర్ధమాన గాయనీగాయకులకు ఉపయోగపడే విధంగా.. శాస్త్రీయ సంగీత ఆలాపనా విధానాలపై మరింత అవగాహనను పెంచే విధంగా.. మెళకువలను నేర్పే విధంగా ఒక కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం చాలా సంతోషకరంగా ఉందని" శ్రీ సాంస్కృతిక కళాసారథి అధ్యక్షులు కవుటూరు రత్నకుమార్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ఏర్పాటు చేయడానికి సహకరించిన విద్య సంగీతం, స్వరలయ సంస్థలకు కృతజ్ఞతలు తెలియచేశారు. శుక్రవారం జరిగిన కార్యక్రమానికి విద్య సంగీతం నుంచి విద్యాధరి కాపవరపు.. ఆదివారం జరిగిన కార్యక్రమానికి స్వరలయ సంస్థ నుంచి శేషు యడవల్లి, కార్యక్రమ నిర్వహణా బాధ్యతలు చేపట్టారు.డా. లోకనాథ శర్మ తన విశ్లేషణాత్మక ప్రసంగంలో శాస్త్రీయ సంగీతానికి ఆయువు పట్టైన భావ ప్రకటన ప్రాధాన్యతను గురించి వర్ణించారు.

# విద్యుత్ షాక్‌తో గ్రామ సేవకుడు మృతి

అమరావతి, ఫిబ్రవరి 23: నంద్యాల జిల్లా అవుకు మండలంలోని ఉప్పలపాడు గ్రామంలో భూ సమగ్ర సర్వేలో భాగంగా భూములను సర్వే చేసేందుకు రెవెన్యూ సిబ్బందితో కలిసి వెళుతున్న ఉప్పలపాడుకు చెందిన గ్రామ సేవకుడు తలారి రాముడు (56)విద్యుత్ షాక్ తో మృతి చెందాడు. రెవెన్యూ అధికారులు తెలిపిన వివరాలు ప్రకారం.. తలారి రాముడు ఉప్పలపాడు గ్రామంలో గత 30 సంవత్సరాల నుండి గ్రామ సేవకుడిగా విధులు నిర్వహిస్తున్నాడు.

సోమవారం భూసర్వే చేసేందుకు వెళ్తున్న సమయంలో అతని భుజంపై ఉన్న భూములను కొలత కొలిచే ఇనుప పరికరం పొలంలో కిందికి వేలాడిన విద్యుత్ తీగలకు తగలడంతో అక్కడికక్కడే విద్యుత్ షాక్ తో మృతిచెందాడు.

# PM-KISAN19 విజయవంతమైన వాయిదాలను పూర్తి చేసింది

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 24:ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి (PM-KISAN) పథకం యొక్క 19వ విడతను 24 ఫిబ్రవరి, 2025న బీహార్‌లోని భాగల్‌పూర్‌లో విడుదల చేశారు. ఈ సందర్భంగా దేశవ్యాప్తంగా 2.41 కోట్ల మంది మహిళా రైతులతో సహా 9.8 కోట్ల మంది రైతులు 19వ విడత విడుదల ద్వారా లబ్ధి పొందనున్నారు, ఎటువంటి మధ్యవర్తుల ప్రమేయం లేకుండా ప్రత్యక్ష ప్రయోజన బదిలీ ద్వారా 22,000 కోట్లకు పైగా ప్రత్యక్ష ఆర్థిక సహాయాన్ని అందుకుంటారు, ఇది రైతు సంక్షేమం మరియు వ్యవసా య శ్రేయస్సు పట్ల ప్రభుత్వ నిబద్ధతను బలపరుస్తుంది.ళి1ర ఈ విడతతో, ఈ పథకం దేశవ్యాప్తంగా రైతులకు మద్దతునిస్తుంది మరియు గ్రామీణాభివృద్ధి మరియు వ్యవసాయ శ్రేయస్సు కోసం ప్రభుత్వ నిబద్ధతను మరింత పునరుద్ఘాటిస్తుంది.

గతంలో, ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పథకం యొక్క 18వ విడతను 5 అక్టోబర్ 2024న మహారాష్ట్రలోని వాషిమ్‌లో ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ విడుదల చేశారు. ఈ ముఖ్యమైన సంఘటన దేశవ్యాప్తంగా 9.4 కోట్ల మంది రైతులు ప్రత్యక్ష ఆర్థిక ప్రయోజనాలను పొందారు, మొత్తం ?20,000 కోట్ల కంటే ఎక్కువ.ళి2ర

PM-KISAN పథకం అనేది భూమిని కలిగి ఉన్న రైతుల ఆర్థిక అవ సరాలకు అనుబంధంగా గౌరవనీయులైన ప్రధానమంత్రిచే ఫిబ్రవరి 2019లో ప్రారంభించబడిన కేంద్ర రంగ పథకం. పథకం కింద, సంవత్సరానికి రూ. 6,000/- ఆర్థిక ప్రయోజనం మూడు సమాన వాయిదాలలో, ప్రత్యక్ష ప్రయోజన బదిలీ విధానం ద్వారా రైతుల ఆధార్ సీడెడ్ బ్యాంక్ ఖాతాలకు బదిలీ చేయబడుతుంది.రైతు-కేంద్రీకృత డిజిటల్ అవస్థాపన పథకం యొక్క ప్రయోజనాలు దేశవ్యాప్తంగా ఉన్న రైతులందరికీ మధ్యవర్తుల ప్రమేయం లేకుండా అందేలా చేసింది. లబ్ధిదారుల నమోదు మరియు ధృవీకరణలో సంపూర్ణ పారదర్శకతను కొనసాగిస్తూ, భారత ప్రభుత్వం రూ. 3.46 లక్షల కోట్లకు పైగా పంపిణీ చేసింది.

